క్లుప్తంగా

బేతెస్థ చర్చి వార్షికోత్సవం



వేడుకల్లో పాల్గొన్న బిషప్ దుర్గం ప్రభాకర్, పాస్టర్లు, క్రైస్తవులు

గరిడేపల్లి : మండలంలోని కాల్వపల్లి గ్రామంలో గల బేతెస్థ చర్చి ఎనిమిదవ వార్షికోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, బిషప్ దుర్గం ప్రభాకర్–కరుణశ్రీ కేక్ కట్ చేశారు. భక్తులకు ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఆంధ్రా, తెలంగాణ కోఆర్డినేటర్ పాస్టర్ సీహెచ్.శ్యాంప్రసాద్, ఏర్పుల క్రిస్టోఫర్, దేవసహాయం, తలకప్పుల దయాకర్, మార్కు, రాజు, కొండేటి లాజర్, మామిడి క్రిస్టోఫర్, సాలొమోను, నాగేశ్వరరావు, వీరయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

రేపు గురుకుల ప్రవేశ పరీక్ష

నేరేడుచర్ల : మండలంలోని మహాత్మా గాంధీ జ్యోతిరావ్‌పూలే గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో చేరేందుకు విద్యార్థులకు ఈనెల 23వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కదారి అనుకరణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు పరీక్ష ఉంటుందని, విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమని తెలిపారు. గుడుగుంట్లపాలెం గురుకుల పాఠశాలను ప్రస్తుతం నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి వద్ద గల వీవీఆర్ సీటీ స్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మఠంపల్లిలో..

మఠంపల్లి : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2025– 2026 సంవత్సరానికి గాను 5 నుంచి 9వ తరగతుల్లో చేరేందుకు ఈ నెల 23న స్థానిక గురుకులంలో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ చింత విజయలక్ష్మి తెలిపారు. శుక్రవారం ఆమె స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. గురుకులంలో ప్రవేశానికి 519 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలిగా సుగుణ



సుగుణకు నియామకపత్రం అందజేస్తున్న కోదాడ ఎమ్మెల్యే పద్మావతి

నేరేడుచర్ల : కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నేరేడుచర్ల పట్టణ అధ్యక్షురాలిగా బచ్చలకూరి సుగుణ నియమితులయ్యారు. ఈమేరకు శుక్రవారం హైదరాబాద్‌లో కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి ఆ మెకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పా ర్టీతో పాటు మహిళా కాంగ్రెస్‌ను మరింత బలో పేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

పాలకవీడు అధ్యక్షురాలిగా జ్యోతి

పాలకవీడు : కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం పాలకవీడు మండల అధ్యక్షురాలిగా జాన్‌పహాడ్ గ్రామానికి చెందిన పోతురాజు జ్యోతి నియమితులయ్యారు. ఈమేరకు పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శుక్రవారం సూర్యాపేటలో ఆమెకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ రెండవసారి తన నియమకానికి సహకరించిన జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

గుర్రపు డెక్క తొలగించి.. చి‘వరి’కి నీరందించి



కాలువలో గుర్రపుడెక్క తొలగిస్తున్న కూలీలు

మఠంపల్లి : మండలంలోని వేములూరు ఎడమ కాలువలో మంచ్యాతండా వద్ద గుర్రపుడెక్క, నాచు పెరిగి కాలువ చివరి పొలాలకు సాగు నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం మంచ్యాతండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మోతుబాబు నాయక్ తన స్వంత ఖర్చులతో కూలీలను పెట్టి కాలువలో ఉన్న గుర్రపుడెక్క, నాచును తొలగించారు. దీంతో సాగు నీరు కింది పొలాలకు వెళ్లడంతో రైతులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ కోట్యానాయక్, స్థానికులు ఉన్నారు.

ఎండిపోతున్న పొలాలకు సాగు నీరు విడుదల

మోతె : మండలంలోని సిరికొండ గ్రామంలో వరి పొలాలకు గత వారం రోజుల నుంచి నీరందక ఎండిపోతుండడంతో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక పెద్ద నాగుల చెరువు తూము తీసి పొలాలకు నీరందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ.. మండలంలోని పొలాలకు సాగు నీరు అందించి రైతులకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నందిగామ కృష్ణారెడ్డి, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

వైభవంగా కనకదుర్గమ్మ జాతర

- ఆలయానికి ఊరేగింపుగా ప్రభబండ్లు
- అమ్మవారికి ప్రత్యేక పూజలు, మొక్కుల సమర్పణ
- భారీగా పోలీస్ బందోబస్తు



కనకదుర్గమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



జాతరలో దుకాణాల్లో కొనుగోలు చేస్తున్న భక్తులు

చిలుకూరు : మండలంలోని బేతవోలు గ్రామంలో కనకదుర్గమ్మ జాతర శుక్రవారం వైభవంగా జరిగింది. గ్రామస్తులు ప్రభ బండ్లతో ఇళ్ల వద్ద నుంచి ఆలయానికి ఊరేగింపుగా వచ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. శనివారం ప్రభలను తిరిగి ఇంటికి తీసుకెళ్లనున్నారు. ఆదివారం అమ్మవారిని రథంపై ఉంచి గ్రామంలో ఊరేగించనున్నారు. దీంతో జాతర ముగిస్తుంది. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కోదాడ రూరల్ సీఐ రజితారెడ్డి, హుజూర్‌నగర్ సీఐ చరమంద రాజు, చిలుకూరు ఎస్ఐ సురభి రంబాబు గౌడ్ ఆధ్వర్యంలో నలుగురు ఎస్ఐలు, ప్రత్యేక పోలీస్ బలగాలు, మొత్తం 70 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా, బేతవోలులో ఘర్షణలు జరుగుతుండడం, ఎన్నికల కోడ్ నేపథ్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, ఎడ్ల పందేలకు పోలీసులు అనుమతులు ఇవ్వకపోవడంతో జాతర కళ తప్పింది. గతంలో మాదిరిగా పెద్ద సంఖ్యలో భక్తులు రాకపోవడంతో గ్రామంలో పండుగ వాతావరణం లేదు. కొండాపురం, పోలేనిగూడెం, ఆచార్యులగూడెం గ్రామాల్లోనూ శుక్రవారం కనకదర్గమ్మ జాతర నిర్వహించారు.

కరక్కాయలగూడెంలో బండ్ల పండుగ



ఆలయానికి ప్రభ బండ్లతో ఊరేగింపుగా వెళ్తున్న గ్రామస్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని కరక్కాయలగూడెం గ్రామంలో కనకదుర్గమ్మ జాతర (బండ్ల పండుగ)ను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తమ ట్రాక్టర్లకు ప్రభలను అలంకరించి ఊరేగింపుగా ఆలయం వద్దకు వెళ్లి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. అనంతరం అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ట్రాక్టర్లను ఆలయం వద్ద వదిలి వన భోజనాలకు వెళ్లారు. శనివారం ప్రభలను ఇంటికి తీసుకెళ్లనున్నారు. కాగా, డీసీఎంఎస్ డైరెక్టర్ దొంగరి దొంగరి వెంకటేశ్వర్లు ఆలయంలో అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కనకదుర్గమ్మ దీవెనలు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొంగరి అరుణసత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ మచ్చా వెంకటేశ్వర్లు అంకతి ప్రభాకర్, మాధవరావు, వీరయ్య, వీరబాబు, మహేష్, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, గ్రామపెద్దలు, లబ్ధిదారులు

మునగాల : ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో భాగంగా మండలంలో పైలెట్ గ్రామంగా ఎంపికైన తాడువాయిలో శుక్రవారం అధికారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కోదాడ నియోజకవర్గ హౌసింగ్ అధికారి మూర్తి, ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్ చేతుల మీదుగా లబ్ధిదారుడు కోట రామిరెడ్డి ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కాగా, తాడువాయిలో 121 మంది లబ్ధిదారులకు మొదటి విడతగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడంతో గతనెల 26న కోదాడ ఎమ్మెల్యే పద్మావతి లబ్దిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ దార శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి వసంత, కార్యదర్శి రామానాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మాతంగి బసవయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు వట్టావుల సైదులు, గ్రామపెద్దలు గట్టు ఉపేందర్‌రావు, కొండమీది గుర్వయ్య, గోపి, నాగరాజు, భిక్షం, గ్రామప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా మాతృభాషా దినోత్సవం



నేరేడుచర్ల : విద్యార్థులకు నోటు బుక్స్ అందజేస్తున్న దాతలు, లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు రావుల స్వరూప రూ. 5 వేలు, పాఠశాల గణిత ఉపాధ్యాయుడు కొణతం వెంకట్‌రెడ్డి రూ.3వేల విలువ గల నోట్‌బుక్స్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, జోనల్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, గుండ్రెడ్డి సైదిరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, నాగేశ్వర్‌రావు, విశ్వనాథం, పూర్ణచందర్‌రావు, ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, ఉపాధ్యాయులు బీకోజీ, వీరబాబు, రషీద్ ఖాన్, జానకిరాములు, వెంకటేశ్వర్‌రావు, అన్నపూర్ణ, నర్సింహాస్వామి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

మాతృభాషను మరవొద్దు

కోదాడ : పరభాషలు ఎన్ని నేర్చుకున్నా మాతృభాషను మరవొద్దని, మాతృభాషకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని కోదాడ మండలం విద్యాధికారి ఎండీ సలీంషరీఫ్ అన్నారు. శుక్రవారం కోదాడలోని బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన మాతృభాష దినోత్సవంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. తెలుగు ఉపాధ్యాయుడు వీర బ్రహ్మచారి, ఇన్‌చార్జ్ హెచ్ఎం. డి.మార్కండేయ, ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, మీనాక్షి, దేవరాజ్, బ్రహ్మానందం, రామకృష్ణ, సైదులు పాల్గొన్నారు.

చట్ట సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి



కోర్టు వద్ద నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

హుజూర్‌నగర్ : కేంద్ర ప్రభుత్వం న్యాయవాదుల చట్టాన్ని సవరిస్తూ రూపొందించతలపెట్టిన బిల్లును బేషరతుగా ఉపసంహరించుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. కేంద్ర న్యాయవాదుల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం హుజూర్‌నగర్‌లో న్యాయవాదులు విధులు బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. న్యాయవాద రంగంలోకి ప్రజాప్రతినిధులను పంపిస్తూ, న్యాయవాదులపై పలు ఆంక్షలు విధిస్తూ రూపొందిస్తున్న బిల్లును దేశవ్యాప్తంగా లక్షలాది మంది న్యాయవాదులు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. బార్ కౌన్సిల్ కార్యవర్గంలో ఇద్దరు ప్రజాప్రతినిధులు ఉండేలా చట్ట సవరణలు రూపొందించడం సరికాదన్నారు. అంతకుముందు బార్ అసోసియేషన్ తీర్మాన కాపీలను రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ శ్యాం శ్రీ, సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్‌కు అందజేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జక్కుల నాగేశ్వరరావు, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, యాదగిరి, అంజయ్య, డి. శ్రీనివాసరావు, కె.నాగర్జున, జి.ప్రశాంత్, రమణారెడ్డి, వి.అంజయ్య, వెంకటరెడ్డి, పి.శ్రీనివాసరావు, నాగేందర్, పి.వీరు, నాగపాష, వెంకటేశ్వర్లు, శంకర్, శ్రీను, సైదా హుస్సేన్, నాగేశ్వరరావు, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సుందర్‌రాజ్ యాదవ్‌కు మద్దతుగా ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

కోదాడ : నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఎస్.సుందర్‌రాజ్ యాదవ్‌కు తమ మద్దతు ఇస్తున్నట్లు కేజీ టూ పీజీ విద్యాసంస్థల రాష్ట్ర అధ్యక్షుడు గింజల రమణారెడ్డి, పలువురు నాయకులు ప్రకటించారు. శుక్రవారం కోదాడలో ఆయనకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రైవేట్ విద్యాసంస్థలను రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్‌రాజ్, పందిరి నాగిరెడ్డి, సిరికొండ శ్రీనివాస్, జీఎల్ఎన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడేది కమ్యూనిస్టులే

కోదాడ : పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలు నిర్వహించేది కమ్యూనిస్టులేనని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ముల్కలపల్లి రాములు అన్నారు. రెడ్ బుక్ డే సందర్భంగా శుక్రవారం కోదాడ సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మట్టిపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మిట్టగడుపుల ముత్యాలు, బి.సత్యనారాయణ, బి.వెంకటేశ్వర్లు, సైదా, స్వరాజ్యం, చినరాములు, బ్రహ్మయ్య, వెంకటరెడ్డి, కుక్కడపు నళిని, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన వేడుకలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని రామాపురం గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అధికారుల వేషధారణలో ఆకట్టుకున్నారు. జిల్లా విద్యాశాఖాధికారిగా జి. సౌమ్య, ప్రధానోపాధ్యాయుడిగా రాకేష్, ఉపాధ్యాయులుగా నందిత, మణి, గోపిచంద్ వ్యవహరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలకు క్రమం తప్పకుండా నీటిని అందించాలి

పాలకవీడు : నర్సరీల్లో మొక్కలకు క్రమం తప్పకుండా నీటిని అందించాలని ఎంపీడీఓ లక్ష్మి కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని నాగిరెడ్డిగూడెం గ్రామంలో గల నర్సరీల ఆమె పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి పలు రికార్డులను తనిఖీ చేశారు. పిల్లల హాజరు, వంట సామగ్రి, సరుకులపై ఆరా తీశారు.

రామారావుకు నివాళి



రామారావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

గరిడేపల్లి : విద్యా రంగ సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి కీర్తిశేషులు, రిటైర్డు ఉపాధ్యాయుడు ఒక్కవంతుల రామారావు అని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మేకల నాగేశ్వరరావు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు రామారావు, రిటైర్ట్ ఎంఈఓ సీతారామయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని వెలిదండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం సమయంలో రామారావు సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు కనకయ్య, చంద్రయ్య, ముత్యాలరావు, రెహమాన్, సాంబయ్య, రాజు, రామయ్య, పీటర్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

నేరేడుచర్ల : సమైక్య పోరాటాలతోనే కార్మికుల సమస్యలు పరిష్కారమవుతాయని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కందగట్ల అనంత ప్రకాశ్ అన్నారు. శుక్రవారం నేరేడుచర్లలోని అరిబండి భవనంలో రెడ్ బుక్ డే సందర్భంగా నిర్వహించిన సామూహిక అధ్యాయన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, సీఐటీయూ నాయకులు నీలా రామ్మూర్తి, శ్రీను, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

570 మందికి వైద్య పరీక్షలు



మందులు పంపిణీ చేస్తున్న మైహోం సిమెంట్ పరిశ్రమ ప్రతినిధులు

మేళ్లచెరువు : మండల కేంద్రంలో శుక్రవారం మైహోం సిమెంట్ పరిశ్రమ ఆధ్వర్యంలో పరిసర గ్రామాల ప్రజలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 570 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఉత్తమ్‌సింగ్ మాట్లాడుతూ పరిశ్రమ సామాజిక బాధ్యతలో భాగంగా ఖమ్మంలోని ఆరోగ్య సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వారిచే వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

వ్యక్తిగత బీమా.. కుటుంబానికి ధీమా

మునగాల : వ్యక్తిగత బీమా కుటుంబానికి ధీమా అని తంతితపాల శాఖ ఐపీపీఎమ్ మేనేజర్ మణికంఠ తెలిపారు. మండల కేంద్రంలోని గణపవరం క్రాస్ రోడ్డులో గల ఫ్లెక్టైవర్ బ్రిడ్జి వద్ద శుక్రవారం తంతితపాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పోస్టల్ శాఖలో ఏడాదికి రూ.550 తో ప్రమాద బీమా చేయించుకొని ప్రమాదవశాత్తు ఆ వ్యక్తి మరణిస్తే కుటుంబానికి రూ.పదిలక్షల ఆర్థిక భరోసా అందుతుందని తెలిపారు. ఎస్‌పీఎం దయాకర్, బీపీఎం హరిప్రసాద్, పోస్టల్ శాఖ సిబ్బంది రామనర్సయ్య, నాగార్జునపు బ్రహ్మాచారి, నరేష్, అబేద, ముని, మోతీలాల్, సందీప్, సాయిరామ్ పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి

మునగాల : రానున్న వేసవి కాలంలో మండలంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని మండల తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. గ్రామాల్లో తాగునీటి కొరతను ముందస్తుగా గుర్తించి సమస్యను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, ఇరిగేషన్ శాఖ డీఈ ఆనంద్, ఏఈ రుత్విక్, స్థానిక ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, మండల వ్యవసాయ విస్తరణాధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



పూజలో పాల్గొన్న భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని వేపలసింగారంలో గల శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ 25వ వార్షిక బ్రహ్మోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, మూలమూర్తులకు, ఉత్సవ మూర్తులకు పంచామృతాలతో అభిషేకం, విశేష అలంకరణ, మంగళాశాసనం, నిత్యహోమం, తీర్థప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

గరిడేపల్లి : వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి నరేష్ కోరారు. నిక్షయ్ శివిర్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని కాల్వపల్లి గ్రామంలో టీబీ నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీబీ అనుమానిత లక్షణాలు ఉన్న వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. 38 మందికి తెమడ పరీక్షలు, హెచ్‌ఐవీ టెస్టులు కూడా నిర్వహించినట్లు పేర్కొన్నారు. బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ఎక్స్‌రే టెస్టు కోసం 12 మందిని హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రికి రిఫర్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీబీ నోడల్ సూపర్‌వైజర్ అంజయ్యగౌడ్, అశోక్, సాయి, ఉపేందర్, భిక్షం, మమత, కవిత, రాజకుమారి, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

మఠంపల్లి : అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను శుక్రవారం మఠంపల్లి పోలీసులు సీజ్ చేశారు. ఎస్ఐ పి. బాబు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చెన్నాయిపాలెంకు చెందిన భూక్యా లక్ష్మణ్‌నాయక్ స్థానికంగా గల వాగు నుంచి ఇసుకను అక్రమంగా ట్రాక్టర్‌లో రవాణా చేస్తుండగా మార్గమధ్యలో లాలితండా వద్ద పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. ఇసుక అవసమున్న వారు రెవెన్యూ, మైనింగ్ శాఖల నుంచి అనుమతి పొందాలని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

ఇంటి స్థలం ఉన్న పేదలకు ఇళ్లు ఇవ్వాలి

హుజూర్‌నగర్ : సొంత స్థలం ఉన్న పేదలకు ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం రెడ్ బుక్ డే సందర్భంగా పట్టణంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో హుజూర్‌నగర్, మఠంపల్లి, గరిడేపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలు, పట్టణాల్లోని పేదల వాడల్లో ఇళ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో సొంత స్థలం ఉన్న ప్రతి కుటుంబానికి ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షలు ఇస్తామని, ఇప్పుడు నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మాత్రమే ఇస్తామనడం న్యాయం కాదన్నారు. సీపీఎం నాయకుడు యాకూబ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు దుగ్గి బ్రహ్మం, వట్టెప్ప సైదులు, తంగెళ్ల వెంకటచంద్ర, పి.హుస్సేన్, బాలునాయక్, సుందరమౌళీశ్వర్‌రెడ్డి, పి.వెంకటనారాయణ, త్రివేణి, వీరమల్లు, సైదులు, యోన, వెంకటేశ్వర్లు, నరసింహచారి, సోమయ్య, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

గుడిబండలో వానరానికి పెద్దకర్మ





అన్నదాన కార్యక్రమంలో గ్రామస్తులు

కోదాడరూరల్ : కోదాడ మండలంలోని గుడిబండ గ్రామంలో గ్రామస్తులు వానరానికి పెద్దకర్మ నిర్వహించారు. పది రోజుల క్రితం అనారోగ్యంతో ఉన్న వానరానికి మాధవరపు సీతారాములు ఇంటి వద్ద స్థానికులు పశు వైద్యాధికారిచే రెండు రోజుల పాటు వైద్యం అందించారు. అయినా వానరం మృతి చెందడంతో మేళతాళాలతో అంత్యక్రియలు నిర్వహించారు. శుక్రవారం గ్రామస్తులంతా కలికట్టుగా వానరానికి పెద్దకర్మ నిర్వహించారు. పెద్దఎత్తున అన్నదానం చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, హనుమాన్ భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

లక్షలు వెచ్చించి.. లక్షణంగా వదిలేశారు!



కట్టకమ్మగూడెం రోడ్డులో పంట పొలాల పక్కన ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్క్

కోదాడ : మున్సిపాలిటీ అధికారులు ముందు చూపు లేకుండా లక్షల రూపాయల ప్రజాధనంతో ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్క్ నిరుపయోగంగా మారింది. చిల్డ్రన్ పార్కును ఊరికి దూరంగా పంటపొలాల వద్ద ఏర్పాటు చేయడంతో అక్కడకు ఎవ్వరూ వెళ్లడం లేదు. దీంతో లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన క్రీడా పరికరాలు, ఆట వస్తువులు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ తుప్పుపట్టిపోతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో విజయవాడ- హైదరాబాద్ బైపాస్ రోడ్డుకు సమీపంలో ఏర్పాటు చేసిన ఒక వెంచర్‌లో సామాజిక అవసరాల కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇచ్చిన 10 శాతం స్థలంలో పట్టణ ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేశారు. దీని కోసం రూ.5 లక్షలు ఖర్చు చేశారు. ఆ తరువాత దానిలోనే ఒక పక్కన మరో రూ.10 లక్షలు ఖర్చు చేసి చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేశారు. అది ఊరికి దూరంగా ఉండడం, దానికి కిలోమీటర్ దూరం వరకు నివాసాలు లేక పోవడంతో అక్కడికి పిల్లలు ఎవ్వరూ వెళ్లడం లేదు. ఇక దీని చుట్టూ ఏర్పాటు చేసిన పెన్సింగ్ మొత్తం తెగిపోయింది. దానిలో నాటిన ఒక్క మొక్క కూడా బతకలేదు. ఈ ఒక్కటే కాదు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 35 వార్డుల్లో ఏర్పాటు చేసిన 35 పట్టణ ప్రకృతి వనాల పరిస్థితీ ఇలాగే ఉంది.

సంక్షిప్త సమాచారం

ఢిల్లీ సీఎంగా రేఖాగుప్తా ఎన్నికపై హర్షం

కోదాడరూరల్ : ఢిల్లీ సీఎంగా ఆర్యవైశ్య కులానికి చెందిన రేఖాగుప్తా ఎన్నిక కావడం పట్ల కోదాడ ఆర్యవైశ్య సంఘం నాయకులు శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో ఆమె ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, పలు పార్టీల నాయకులు ఉన్నారు.

రైతులకు సోలార్ ఫెన్సింగ్ మంజూరు చేయాలి

కోదాడ : మండలంలోని కాపుగల్లు గ్రామ పరిధిలో కోతులతో వందల ఎకరాల మామిడి తోటలున్నాయని, కోతులతో రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం మామిడి రైతులకు సోలార్ ఫెన్సింగ్ మంజూరు చేయాలని డీసీసీబీ మాజీ అధ్యక్షుడు ముత్తవరపు పాండు రంగారావు శుక్రవారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. సబ్సిడీతో కూడిన సోలార్ ఫెన్సింగ్ మంజూరు చేస్తే రైతులకు మేలు జరుగుతుందని ఆయన తెలిపారు.

ముస్లింల సమావేశం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో మదర్సా మదీనతుల్ ఉలూం ఆధ్వర్యంలో శుక్రవారం ముస్లిం మత పెద్దల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లింం పెద్దలు, మైనార్టీ నాయకులు అజీజ్ పాషా, నిజాముద్దీన్‌లతో పాటు ఖురాన్ పూర్తి చేసిన విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో పెద్దలు ఎండీ ఏసనుద్దీన్, ఎండీ గౌసుద్దీన్, అన్వర్, అబ్దుల్ బారి ఫరూకీ, మగ్గం సాహెబ్, అబ్దుల్ ఖాదిర్, ముక్తి ఆతహర్, అల్లాబక్షి, మహమ్మద్ ఖలీల్, ఉమర్, అబ్దుల్ రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలి



విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానిస్తున్న పాఠశాల యాజమాన్యం

నేరేడుచర్ల : విద్యార్థులకు విద్యతో పాటు వారిలో నైతిక విలువలు పెంపొందించాలని శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ డి.సత్యనారాయణ అన్నారు. శుక్రవారం నేరేడుచర్లలోని శ్రీచైతన్య పాఠశాలలో ఫ్యామిలీ బ్లూమ్ స్మార్ట్ లివింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య, డీజీఎం సుధాకర్, కోఆర్డినేటర్ నాగేశ్వర్‌రావు, ఆర్ఐ సుజిత, విజయకృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సిమెంట్ బల్లాల ఏర్పాటు

మఠంపల్లి : మండలంలోని యాతవాకిళ్లలో జవ్వాజి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు నవీన్ జేవీఎల్ మెమోరియల్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన కూడళ్లలో శుక్రవారం సిమెంట్ బల్లాలు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు ఆయనను అభినందించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకన్న, ప్రవీణ్‌గౌడ్, నాగయ్య, శ్రీను, ఎన్.శ్రీను, గురువయ్య, తదితరులు పాల్గొన్నారు.